క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ అందజేత



మెటీరియల్ అందజేస్తున్న చంద్రారెడ్డి

హాలియా : పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు మంగళవారం కుందూరు జానారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ మెటీరియల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం రమణయ్య, పార్టీ యువ నాయకులు మజ్జిగపు అశోక్‌రెడ్డి, జంపాల ఆనంద్‌కుమార్, కస్తూరిబా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి



ఆయిల్‌పామ్ సాగును పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారులు

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్ల గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులు హరిబాబు, కృష్ణ సందీప్ సాగుచేస్తున్న ఆయిల్ పామ్ తోటలను మిర్యాలగూడ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి రవినాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు ఎక్కువ మొత్తంలో రాయితీతో ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ఏఓ అర్చన, వ్యవసాయశాఖ విస్తరణ అధికారి నరేష్, రమేష్, రైతు యాదగిరిరావు తదితరులున్నారు.

వక్ఫ్ భూములు ఆక్రమిస్తే చర్యలు

దేవరకొండ : పట్టణంలోని సర్వే నం 755లో గల వక్ఫ్ భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని వక్ఫ్ టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యుడు సుజావుద్దీన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వక్ఫ్ భూముల సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఖాళీగా ఉన్న వక్ఫ్ భూముల సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్, సర్వే అధికారులు పాల్గొన్నారు.


స్పోర్ట్స్ సామగ్రి పంపిణీ



స్పోర్ట్స్ సామగ్రి అందజేస్తున్న చంద్రశేఖర్

గుర్రంపోడు : మండలంలోని మొసంగి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం లయన్స్‌క్లబ్ నల్లగొండ గోల్డ్ ఆధ్వర్యంలో ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొల్లోజు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు లయన్స్‌క్లబ్ సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కృష్ణప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనాథ్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకటేశ్వర్లు, సభ్యులు మదనాచారి, చంద్రశేఖర్, వెంకటాచారి, ఎస్‌ఎంసీ చైర్మన్ బాబు, వార్డు సభ్యులు ఉన్నారు.


అవకతవకలు జరిగితే చర్యలు



గోదాంను పరిశీలిస్తున్న డీటీ రఘునందన్

దేవరకొండ : ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలు జరిగినా చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పౌరసరఫరాల గోదాంను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. రేషన్ దుకాణాలకు రేషన్ ఆలస్యంగా చేరుతుందన్న విమర్శ ఉందని అన్నారు. అనంతరం గోదాంలోని స్టాక్ వివరాలను పరిశీలించారు. ఆయన వెంట గోదాం ఇన్‌చార్జ్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, వీరేంద్రకుమార్ చోప్రా ఉన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు వినతి



వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

మిర్యాలగూడ : పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారికి జీఓ 58, 59 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని ఆ కాలనీవాసులు మంగళవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడారు. 40 సంవత్సరాలుగా క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నామని, హెచ్‌ఆర్‌ఏ పూర్తిగా చెల్లించామని తెలిపారు. జీఓ 58, 59 ప్రకారం ఇళ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. వినతి అందించిన వారిలో కమిటీ సభ్యులు లక్ష్మమ్మ, గౌసియా, సాలెహా, మురళి, భాస్కర్, రాజరత్నం, గంగాధర్, భాషా, తదితరులు ఉన్నారు.

జాతరకు పోటెత్తిన భక్తజనం

- ఘనంగా సుంకిశాల ముత్యాలమ్మ జాతర
- గిరిజన సంప్రదాయాలతో పూజలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభలు

పెద్దవూర : మండలంలోని రామన్నగూడెం తండా వద్ద కొలువై ఉన్న ముత్యాలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. జిల్లాలోనే అతిపెద్ద జాతర అయిన సుంకిశాల ముత్యాలమ్మ దేవతను గిరిజనులు ఆరాధ్యదైవంగా భావిస్తున్నప్పటికీ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ చైత్ర పౌర్ణమి తర్వాత వచ్చే మంగళవారం ఒక్క రోజు జాతర నిర్వహిస్తుండటంతో వేకువజామునుంచే ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువైంది. జాతరకు లక్ష మందికి పైగా భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో డప్పువాయిద్యాలతో ప్రభల ముందు నృత్యాలు చేస్తు గిరిజన మహిళలు, పురుషులు కటార్లతో తమ తండాల నుంచి ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకుని ప్రదక్షిణలు చేశారు. మహిళలు బోనాలలో దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రధాన పూజారి రమావత్ లచ్చీరాం నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ రమావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

ట్రాక్టర్లపై ప్రభల ఊరేగింపు..

మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు మొక్కులు చెల్లించుకునేందుకు గాను ట్రాక్టర్లపై ప్రభలను ఉం



ఆలయం వద్ద భక్తుల సందడి

చి, డప్పు వాయిద్యాలతో గిరిజన సంప్రదాయాల ప్రకారం మహిళలు నృత్యాలు చేస్తు భారీ ఊరేగింపుగా దేవాలయం వద్దకు చేరుకున్నారు. పదుల సంఖ్యలో ప్రభలను దేవాలయ పరిసరాలలో ఉంచడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

సుంకిశాల ముత్యాలమ్మ జాతరకు మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్ మండలంలోని తుంగతుర్తి గ్రామం నుంచి మూడు కిలోమీటర్లు భారీ ర్యాలీగా హాజరై అమ్మవారికి నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భగత్, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్‌లకు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భగత్

ఎమ్మెల్సీ కోటిరెడ్డి పూజలు

పెద్దవూర : మండలంలోని ముత్యాలమ్మ జాతర సందర్భంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, నాయకుడు రంజిత్‌యాదవ్, మేరెడ్డి జైపాల్‌రెడ్డి, రామారావు, భగవాన్‌నాయక్, సంజీవరెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

పెద్దవూర : మండలంలోని రామన్నగూడెం తండా సుంకిశాల ముత్యాలమ్మ జాతర సందర్భంగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జయవీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్‌నాయక్, మోహన్‌నాయక్, ఆంజనేయులు, నాగరాజు, హన్మంతరెడ్డి పాల్గొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభలు



నృత్యాలు చేస్తున్న గిరిజనులు

కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చింతపల్లి : పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, నసర్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం నసర్లపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, సర్పంచ్‌లు ముచ్చర్ల యాదగిరి, సుమతీరెడ్డి, ఎంపీటీసీలు చెట్టిపల్లి కృష్ణమ్మ, నల్లవెల్లి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, గిరిధర్, కృష్ణారెడ్డి, సర్వయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో దేశానికే ఆదర్శం

దేవరకొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని కాసారం గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌గౌడ్, టీవీఎన్ రెడ్డి, హన్మంతు వెంకటేష్‌గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, సంజీవ, యాదయ్య, కృష్ణ, తదితరులున్నారు.



దేవరకొండ : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

కిశోర బాలికలకు వివిధ కోర్సులపై శిక్షణ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో 14నుంచి 18సంవత్సరాల వయస్సు గల కిశోర బాలికలకు వివిధ కోర్సులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు సీడీపీఓ మమత తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కిశోర బాలికలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టైలరింగ్ కోర్సుకు 25మంది 8వతరగతి చదువుతున్న బాలికలకు 45రోజులు, బ్యూటీషియన్ కోర్సుకు 25మంది 8వ తరగతి చదువుతున్న బాలికలకు 30రోజుల శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఆసక్తిగల బాలికలు అర్బన్ ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

హాలియా : మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలంగాణ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డులో రూ.2లక్షల 40వేలతో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని బోయగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవుల కులదైవమైన గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎంఎస్‌ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో పీఏపల్లి మండలం కోదండపురం గ్రామానికి చెందిన యాదాద్రి ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్ మంగళవారం రూ.50వేల విరాళాన్ని అందజేశారు.

సమర్థంగా పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, సమర్థంగా పని చేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మిర్యాలగూడ 5వ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేస్తున్న ఆర్.రఘునాథరెడ్డి మల్కాజ్‌గిరి కోర్టుకు బదిలీపై వెళ్తుడడంతో సోమవారం రాత్రి పట్టణంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుదలతో పనిచేసే వ్యక్తి రఘునాథరెడ్డి అని అన్నారు. అనంతరం రఘునాథరెడ్డి మాట్లాడారు. ఉద్యోగంలో ఒడిదుడుకులు అనేది సహజమని అన్నింటిని తట్టుకుంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. న్యాయ వ్యవస్థలో జరిగే పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ వీడ్కోలు సమావేశంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బీఎస్‌ఎన్ సుమబాల, రెండో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి, నిడమనూర్ కోర్టు న్యాయమూర్తి స్వప్న, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృష్ణప్రసన్న, దీపరాణి, ప్రభుత్వ న్యాయవాదులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని నాయకునితండాలో రూ.3లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, పారిశ్రామికవేత్త పాండురంగారెడ్డి, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, జైపాల్‌రెడ్డి, సర్పంచ్ మమ్మిడి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

ముత్యాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ

మండలంలోని నాయకునితండా గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారిని మంగళవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్, పారిశ్రామికవేత్త పాండురంగారెడ్డి, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, మేరెడ్డి జైపాల్ రెడ్డి, సర్పంచ్ మమ్మిడి జనార్దన్‌రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ నాటకం

- ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో యాత్ర పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.30వేల నుంచి రూ.40వేల కోట్లు కూడా దాటలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.2లక్షల 97వేల కోట్లకు చేరిందని, అందుకు సీఎం కేసీఆర్ పాలనే కారణమన్నారు. పేదల జీవితాలకు వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుంటే హాథ్ సే హాథ్ జోడో యాత్ర పేరుతో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రంలో ఇంటింటికి శుద్ధిచేసిన మంచినీటిని సరఫరా చేస్తే గులాబీ కండువా వేసుకొని బీఆర్‌ఎస్ పార్టీ కోసం పని చేస్తానని చెప్పిన జానారెడ్డి మాట తప్పి నేడు సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనపై విమర్శలు



పెద్దవూర : కంటి అద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్

చేయడం సరికాదన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని జానారెడ్డికి సవాల్ విసిరాడు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఇరిగి పెద్దులు, పెద్దవూర జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సుధాకర్, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, రవినాయక్, నాగయ్య, రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డి, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, నాయకులు సత్యనారాయణరెడ్డి, సైదులు ఉన్నారు.

సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని వినతి

హాలియా : పంచాయతీ కార్మికుల సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి కనీస వేతనం రూ.26వేలకు పెంచేలా చూడాలని మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మికులు ఎమ్మెల్యే భగత్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య, నాయకులు రమేష్, సురేష్, సర్వయ్య, వెంకన్న ఉన్నారు.

అంధత్వ నివారణే ధ్యేయం

పెద్దవూర : రాష్ట్రంలో అంధత్వ నివారణే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం మండలంలోని తుంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, జటావత్ రవినాయక్, మెండె సైదులుయాదవ్, సర్పంచ్ విష్ణుప్రియా, మునిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎస్‌కే బషీర్, రాజేష్, బాలరాజు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఈనెల 9న ఇంటర్వ్యూలు

దేవరకొండ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 9న బ్యాంకర్స్ నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ఏఓను సస్పెండ్ చేయాలని వినతి

దేవరకొండ : జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఓను సస్పెండ్ చేయాలని కోరుతూ మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. ఏఓగా విధులు నిర్వహిస్తున్న జాఫర్ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలి

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి, నల్లా, పన్నులు, వ్యాపార లైసెన్స్ ఫీజులు, అడ్వర్టైజ్‌మెంట్ ఫీజులను ప్రజలు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని కమిషనర్ కందిమల్ల వీరారెడ్డి మంగళవారం తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నర్సింహ, అంకం చంద్రమౌళి అన్నారు. మంగళవారం పట్టణంలోని సంఘం భవనంలో కామినేని ఆస్పత్రి హైదరాబాద్ వారి సహకారంతో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా షుగర్, కొలస్ట్రాల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నితీశ్, యాదగిరి, యూసుఫ్ షరీఫ్ ఉన్నారు.

పార్కులో షీ టీం నిఘా

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సుందరయ్య పార్కులో షీ టీం పోలీసులు మంగళవారం నిఘా ఏర్పాటు చేశారు. పార్కులో కొందరు ఆకతాయిలు మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని బీసీ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం టూటౌన్ పోలీసులకు వినతిపత్రం అందించారు. అందుకు స్పందించిన పోలీసులు షీ టీం ఏఎస్‌ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్కులో సివిల్ దుస్తుల్లో నిఘా ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్‌కు మాజీ జెడ్పీటీసీ రాజీనామా

మిర్యాలగూడ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డికి చెందిన పలువురు వ్యక్తులు దళిత, గిరిజన కార్యకర్తలపై దాడులు చేయడం పట్ల కలతచెంది తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వేములపల్లి మాజీ జెడ్పీటీసీ పందిరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మురళీధర్‌రావు మృతి బాధాకరం

చింతపల్లి : మండల పరిధిలోని గడియగౌరారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ఉజ్జిని మురళీధర్‌రావు మృతి బాధాకరమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని నరేందర్ రావు, ఉజ్జిని రఘురాంరావు, ఎదుళ్ల ప్రియాంక గిరిబాబు, అంజన్‌రావు, అనీశ్‌రావు, రాజేందర్, కృష్ణయ్య, వెంకటయ్య, రమేశ్, శ్రీను ఉన్నారు.

మహిళలపై దాడులను అరికట్టాలి

మిర్యాలగూడ అర్బన్ : మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఈదులగూడలో ఏర్పాటు పార్టీ మహిళా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు రెమడాల పరశురాములు, పార్టీ జిల్లా నాయకులు మంగారెడ్డి, పాపారావు, ఎస్‌కె.సుల్తానాబేగం, ఎస్‌కె.ఫాతిమా, కమల, కళమ్మ, రమణ, వెంకటమ్మ ఉన్నారు.

కాంగ్రెస్‌ను ప్రతిఒక్కరూ ఆదరించాలి

హాలియా : కాంగ్రెస్ పార్టీని ప్రతిఒక్కరూ ఆదరించాలని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మద్దతుగా మంగళవారం మున్సిపాలిటీలోని 10, 11వ వార్డులో చేపట్టిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, సైదులు, వర్కింగ్



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జైవీర్‌రెడ్డి

ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, ఓబీసీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు రాజేందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌యాదవ్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, ఏసురాజు, సుధాకర్, రమణయ్య, తదితరులు ఉన్నారు.

మహిళలు రమాబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

కొండమల్లేపల్లి : రమాబాయి అంబేద్కర్‌ను మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గనిమళ్ల శ్రీరాములు, పెరుమాళ్ల హరి, వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎనిమళ్ల సురేష్, శ్రీను, రాజేశ్, కార్తీక్, పర్వతాలు, జనార్దన్ పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలో ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, డా.ఏకుల రాజారావు పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎర్ర ఆంజనేయులు, సతీష్, పరమేష్, వెంకటాచారి, రామేశ్వరి, సైదులు, వెంకటయ్య, రాజు, విజయ్, తదితరులున్నారు.

హాలియా : రమాబాయి అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చల్మారెడ్డిగూడెం హైస్కూల్ హెచ్‌ఎం దాసా వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని చల్మారెడ్డిగూడెం హైస్కూల్‌లో రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, మందా సైదులురావుగౌతమ్, నిర్మల, శ్యామలాదేవి, మల్లిఖార్జున్, చంద్రకళ ఉన్నారు.

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..

పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేష్ రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, ట్రెజరీ రేపాక నర్సింహ, పెద్దవూర మండల అధ్యక్షుడు ముత్యాలు తదితరులు ఉన్నారు.



దేవరకొండ : రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



హాలియా : చల్మారెడ్డిగూడెంలో రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లిలో రమాబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

‘ఆర్టీసీ’ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ మిర్యాలగూడ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రజారవాణా చైతన్య కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం ఇన్‌చార్జ్ సీహెచ్ సంపత్ మాట్లాడుతూ.. హైదరాబాద్ జోనల్ పరిధిలో ఉన్న అన్ని డిపోలతో పాటు మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీల్లో కళా ప్రదర్శన నిర్వహించి ప్రయాణికులను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో తిరుపతికి ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్ చేసుకున్న వారికి తిరుపతిలో స్వామి వారి దర్శనానికి ఉచిత టికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి, ఆర్టీసీ రీజినల్ టీఎంయూ నాయకుడు శ్రీనివాస్, జనార్దన్, విజయలక్ష్మి, కళాకారులు పెంటోజి, గోపన్న, శ్రీహరి, సురేందర్, రమణారావు, వేణుగోపాల్, శ్రీనివాస్, డోలక్ వెంకటేష్, స్వామి తదితరులున్నారు.



కళా ప్రదర్శన నిర్వహిస్తున్న ఆర్టీసీ కళా బృందం

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ : పట్టణంలోని కేఎల్‌ఎన్ కళాశాల విద్యార్థులు ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన ఆర్.అఖిల 95.5, ఏ.సైవిశ్య 93.93, ఎస్.ఇందు 90.3, ఎం.శ్రీజ 93.8, బి.రాఖీన్ 92శాతం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. వారితో పాటు మరో 20మంది అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, పీఎల్‌ఎన్ రెడ్డి, చైతన్య అభినందించారు.

డిండి: మండలంలోని నగారాదుబ్బతండా గ్రామ పంచాయితీ కోల్‌తండాకు చెందిన సభావట్ అనిల్ ఇటీవల వెలువడిన జేఈఈ (మెయిన్) ఫలితాల్లో 98.15శాతం మార్కులు సాధించడంతో మంగళవారం పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్‌ను అధ్యాపకులు, తోటి విద్యార్థులు, బీఆర్‌ఎస్వీ అధ్యక్షుడు సురేష్ అభినందించారు.